ప్రజాశక్తి

గురువారం 18 డిసెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారాన్ని మీడియాకు చూపిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

అత్యంత చాకచక్యంగా..

- చోరీ కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించిన ప్రకాశం పోలీసులు
- మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిందితులు అరెస్టు
- సుమారు రూ.20 లక్షల విలువైన సొత్తు రికవరీ
- పోలీస్ అధికారులను అభినందించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వివాహ వేడుకల్లో బంగారం, నగదు చోరీ కేసును ప్రకాశం జిల్లా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి.. అత్యంత చాకచక్యంగా ఛేదించారు. నిందితులను మధ్యప్రదేవ్ రాష్ట్రంలో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు.

గుండవరపు కిశోర్ కుమార్ కుమార్తె వివాహం గత నెల 27న ఒంగోలులోని బృందావనం కళ్యాణ మండపంలో జరుగుతుండగా.. రాత్రి సుమారు పది గంటల సమయంలో పెండ్లి పనులు చూస్తూ, ముహూర్తం సమయంలో ▶ 2లో

సీడ్ కంపెనీల మాయాజాలం



రైతుల అమాయకత్వాన్ని కొన్ని సీడ్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. స్థానికంగా నియమించుకున్న ఏజెంట్ల ద్వారా విత్తన సాగుతో లాభాలు గడించవచ్చని నమ్మబలుకుతున్నాయి కొన్ని సీడ్ కంపెనీలు.! ఏ పంట సాగు చేసినా నష్టాలే మూటగట్టుకుంటున్న రైతన్నలు సీడ్ కంపెనీల మాయాజాలంలో పడిపోతున్నారు. లాభాలు గడిస్తామనే ఆశతో విత్తన సాగుకు ఉపక్రమించారు. సరైన దిగుబడి రావడం లేదు. వచ్చిన అరకొర దిగుబడులను కొనుగోలు చేసినా సకాలంలో పైకం చెల్లించకపోవడంతో రైతన్నలు దగా పడుతున్నారు..

- 'ఒప్పంద పత్రం' ఇవ్వని యాజమాన్యాలు
- దగా పడ్డ మొక్కజొన్న విత్తన రైతులు..!

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం డివిజన్ విత్తన మొక్కజొన్న సాగుకు అనుకూలం. మొక్కజొన్న విత్తన కంపెనీలు కొన్ని గత కొన్నేళ్లుగా విత్తన మొక్కజొన్న సాగు చేయడం జరుగుతోంది. కొందరు ఏజెంట్లను కంపెనీలు నియమించు కుంటాయి. ఏజెంట్లు స్థానికులు కావడంతో సాగుకు ముందుకు వచ్చేలా రైతులకు మాయమాటలు చెబుతున్నారు. డివిజన్‌లోని అర్ధవీడు, పెద్దారవీడు, గిద్దలూరు, మార్కాపురం మండలాల్లోని పలు గ్రామాల్లో మొక్కజొన్న విత్తన సాగు జరుగుతోంది. అర్ధవీడు మండలంలోని నాగులవరం గ్రామంలో అధిక మంది రైతులు కంపెనీల సీడ్ విత్తనాల సాగు చేస్తున్నారు. ఇటీవల మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంతో పాటు పెద్దారవీడు మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సీడ్ విత్తనాల సాగుకు ముందు కొచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుకు కంపెనీ మధ్య ఒప్పంద పత్రం తప్పనిసరి. కానీ కంపెనీ యాజమాన్యం ఎలాంటి ఒప్పంద పత్రం జారీ చేయడం లేదు. ఏజెంట్లపై నమ్మకంతో సాగు చేయడం ▶ 2లో

సచివాలయాల శాఖ మంత్రి ఇలాకాలో..

తెరుచుకోని సచివాలయం

- ఏడాదికి పైగా.. తాళం వేసి ఉన్న వైనం..
- ఇప్పటికీ వైసీపీ నాయకుల ఇంట్లోనే తాళం చెవి..

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాల పరిస్థితులు ఇంకా మారలేదు. సచివాలయ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గం కొండపిలో కూడా ఏడాదికి పైగా సచివాలయానికి తాళం వేసి ఉంది. ఆ తాళం చెవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఇంట్లో ఉండటం గమనార్హం. తనకు అప్పటి అధికారులు ఇచ్చిన హామీని నెరవేరిస్తేనే సచివాలయానికి తాళం తీస్తానని, లేకపోతే తాళం ఇవ్వనని ఆ వైసిపి నేత మొండికేసి కూర్చున్నారు.. కానీ ఆ సమస్య పరిష్కారం చేయాల్సిన అధికారులు మాత్రం ఆ వైసిపి నాయకుడి ఇంటికి వెళ్లి.. ఆయనను బతిమిలాడుకోవడం గమనార్హం.

శింగరాయకొండ మండలం, కలికివాయ గ్రామంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో సచివాలయ నిర్మాణం చేపట్టారు.ఆ ప్రభుత్వ



సచివాలయానికి తాళం వేసి ఉన్న దృశ్యం

హయాంలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. కానీ అప్పటి నుంచే ఓ వైసిపి నేత ఆ సచివాలయానికి తాళం వేసి.. తాళం చెవిని తన దగ్గర పెట్టుకున్నారు. ఆ తర్వాత ఆ గ్రామంలో సచివాలయం ప్రారంభోత్సవం చేయకుండా నాయకులు వదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొండపి నియోజకవర్గం నుంచి గెలుపొందిన టిడిపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆ సచివాలయ శాఖకు మంత్రి అయ్యారు. మంత్రి అయిన తర్వాత సచివాలయాల పరిస్థితుల్లో కొంత మార్పులు తీసుకొచ్చారు. అయితే మంత్రి సొంత నియోజకవర్గంలో ఉన్న శింగరాయకొండ మండలం, కలికివాయి గ్రామంలో ఉన్న సచివాలయం పరిస్థితి మాత్రం మారలేదు. అధికారులు సచివాలయంలోకి వెళ్లాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సచివాలయానికి తాళం చెవి ఆ మాత్రం ఇప్పటికీ ఆ వైసిపి నేత వద్దే ఉంది. ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు మారుతున్నప్పటికీ ఆ తాళంపై దృష్టి పెట్టడం లేదు. ఇటీవల పంచాయతీలో భవనం బాగాలేదని సచివాలయంలోకి వెళ్లాలని.. అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాళాన్ని తొలగించే ప్రయత్నాలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగ ప్రవేశం చేసి.. సచివాలయం ఉన్న స్థలం ఇప్పటివరకు తామందరం అనుభవిస్తూ వచ్చామని.. ఈ స్థలం సచివాలయానికి ఇస్తే తమకు రెవెన్యూ అధికారులు మరోచోట స్థలమిస్తారని అప్పట్లో చెప్పారని, ఆ స్థలం ఇచ్చే వరకు అక్కడ సచివాలయం నడపనివ్వబోమని, సచివాలయానికి వేసిన తాళం ▶ 2లో



అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు రాజాబాబు, వి.వినోద్ కుమార్

'రీ సర్వే' గ్రామాల్లో

సంక్రాంతికి పట్టాదారు పాస్‌పుస్తకాలు

మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే సంక్రాంతికి 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వే 2.0ను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని, అయితే రెండు లక్షల వరకు ఉన్న జాయింట్ ఎల్పీఎం లను సబ్ డివిజన్ చేయించుకునేలా రైతులను, భూయజమానులను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్లను కోరారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫిర్యాదులు ఒక్క సోమవారం రోజు మాత్రమే సేకరించే విధంగా కాకుండా ప్రతిరోజూ ప్రజల నుండి తీసుకునేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని, వారు ఎక్కువ సమయం కేటాయించాలని చెప్పారు. భూముల రీ క్లాసిఫికేషన్‌పై ▶ 2లో

సీడ్ కంపెనీల మాయాజాలం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతోంది.

మొక్కజొన్న విత్తన సాగుతో వచ్చిన దిగుబడి టన్ను ధర రూ.55 వేలుగా కంపెనీలు నిర్ణయించాయి. ఒక్కో ఎకరానికి ఆరు టన్నుల మేర దిగుబడి ఉంటుందని చెప్పడం జరుగుతుంది. ఈ పంట సాగులో విత్తనాలతో పాటు పురుగు మందులు, గుళికలు, వెన్ను పీకడం వంటివన్నీ కంపెనీలు భరించాలి. రైతు సాగుభూమిలో పంట పెంచడం, సకాలంలో నీరు పెట్టడం మాత్రమే చేయాల్సి వుంది. పంట పూర్తయిన తరువాత కండెలు కొయించడం రైతు బాధ్యత. సాగులోకి దిగిన రైతుకు మధ్యలో కంపెనీలు చుక్కలు చూపిస్తున్నాయి. ముందుగా అనుకున్న మాటపై నిలబడదు. వెన్ను పీకడం వంటి ఖర్చులు రైతుతో పెట్టిస్తున్నారు. ఒక్కో సందర్భంలో సీడ్ ఫెయిల్ అవుతుంది. విత్తన కంపెనీలో జరిగిన లోపం అందుకు కారణం. ఆ విధంగా నష్టం జరిగినా ఆరు టన్నుల ప్రకారం ఒక్కో టన్నుకు రూ.55 వేల చొప్పున మొత్తంగా రూ.3.30 లక్షలు కంపెనీ రైతుకు చెల్లించాల్సి ఉంది. దిగుబడితో రైతుకు సంబంధం ఉండదు. ఈ ఏడాది మాత్రం రైతుకు ఆశించిన దిగుబడి రాలేదు. కంపెనీ సరఫరా చేసిన విత్తనంలో లోపం ఉందనేది యాజమాన్యం కూడా గ్రహించింది. మార్కాపురం మండలంలోని బోడపాడులో సాగు చేసిన ఓ రైతు నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న విత్తన సాగు చేయగా దిగుబడి మాత్రం ఒకటింపావు టన్ను మాత్రమే రావడం జరిగింది. ఆ లెక్కన పైకం చెల్లిస్తే మాత్రం ఆ రైతుకు రూ.75 వేలకు మించదు. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం సాగు చేసిన నాలుగు ఎకరాల భూమిలో 24 టన్నుల దిగుబడికి గానూ సుమారు రూ.12 లక్షలు చెల్లించాల్సి ఉంది. దిగుబడి కంపెనీ యాజమాన్యం సేకరించిన తరువాత తిరకాసు పెట్టింది. వచ్చిన దిగుబడికి మాత్రమే పైకం ఇస్తామనడంతో రైతన్నల పెట్టుబడి, కష్టం కూడా రావడం లేదు. గట్టిగా మాట్లాడితే నీ ఇష్టం వచ్చిన పని చేసుకోమని బెదిరించడం జరుగుతోంది. ఒక్క బోడపాడులోనే కాదు... మార్కాపురం డివిజన్‌లో కొన్ని కంపెనీలు ఇదే విధంగా వ్యవహరించడంతో మొక్కజొన్న విత్తన సాగు రైతన్నలు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి విత్తన సాగు చేసిన రైతులకు న్యాయం చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెరుచుకోని సచివాలయం

(మొదటిపేజీ తరువాయి)

తీయనీయబోమని అధికారులను బెదిరించి పంపినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామపంచాయతీ అధికారులు చేసేదేమీ లేక సచివాలయానికి తాళం తీసే పరిస్థితి లేక వదిలేశారు. ప్రస్తుతం ఆ సచివాలయం పిచ్చిచెట్లపై నిండిపోయి ఉంది. కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన సచివాలయానికి తాళం వేసి వదిలివేయటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల శాఖ మంత్రి నియోజకవర్గంలోనే సచివాలయాల పరిస్థితి ఇలా ఉండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సంక్రాంతికి పట్టాదారు పాస్‌పుస్తకాలు

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు లక్ష ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో రెవన్యూ వ్యవస్థలో చాలా సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ జరిగితే కలెక్టర్లకు వాటిని రద్దు చేసే అధికారం ఇచ్చామని, ప్రయివేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం కూడా కలెక్టర్లకు ఇస్తూ త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంపుదల కోసం వివిధ కంపెనీలకు, ప్రాజెక్టులకు ఇచ్చిన భూముల వినియోగం ఎలా ఉందో కలెక్టర్లంతా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలంతా ప్రభుత్వం అంటే కలెక్టర్లే అనుకుంటారని, అందుకే అత్యంత జాగ్రత్తగా పాలన అందించాలన్నారు.

ద్విచక్ర వాహనాలకు వేలం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈ నెల 19వ తేదీ ఉదయం 11గంటలకు గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయరాజ్ తెలిపారు. ఆసక్తిగల వారు ఈ పాటల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

అటవీ శాఖ నుంచి రూ.25 వేల పరిహారం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలంలోని గొట్టిపడియ బీట్‌లో పెద్దారవీడు మండలంలోని గుండంచెర్ల గ్రామానికి చెందిన దూదేకుల మాబుకు చెందిన గేదె దూడను రేచు కుక్కలు ఇటీవల దాడి చేసి చంపాయి. దీంతో యజమానికి నష్టం జరిగింది. అటవీ శాఖ అధికారులకు బాధితుడు మాబు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల దాడితో నష్టం జరిగిందని నిర్ధారించారు. దీంతో నష్ట పరిహారంగా మార్కాపురం అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ రవూఫ్ రూ.25 వేల చెక్కును బాధితుడికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ వన్యప్రాణుల దాడిలో నష్టం జరిగిన పశువుల యజమానులు 24 గంటల్లో అటవీ శాఖకు సమాచారం చేరవేస్తే తగిన నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ రవూఫ్

అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఓటర్ల జాబితా-2002తో ప్రస్తుతం అమలులో ఉన్న ఓటర్ల జాబితాతో అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ మాదాళ వెంకట శివరామిరెడ్డి బిఎల్‌ఓలను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో పాటు బిఎల్‌ఓలకు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం అనుసంధాన ప్రక్రియ సజావుగా చేయాలన్నారు. సమావేశంలో టిడిపి తరపున తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, వైసిపి తరపున పత్తి రవిచంద్ర, సిపిఐ తరపున షేక్ ఖాశిం, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మార్కాపురం తహశీల్దారు కె చిరంజీవి, తర్లుపాడు తహశీల్దారు కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయినముక్కల వాసికి డాక్టరేట్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని అయినముక్కల గ్రామానికి చెందిన యక్కంటి నాగేందర్‌రెడ్డి కేరళ రాష్ట్రంలో వెటర్నరీ అండ్ సైన్స్ యూనివర్సిటీలో కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ హరిలేకర్ చేతుల మీదుగా బుధ వారం నాడు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఆయనను అయినముక్కలతో పాటు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు

క్రైస్తవులకు శ్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

తమకు కేటాయించిన శ్మశాన స్థలాన్ని తమకే ఏర్పాటు చేయాలంటూ గిద్దలూరు అర్బన్ డెవలప్మెంట్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తహశీల్దారు ఎం ఆంజనేయరెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేసి ఆ స్థలం తమకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సొసైటీ అధ్యక్షులు డి అబ్రహాం మాట్లాడారు. సబ్ కలెక్టర్ పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, సిఎస్ఐ, బాప్టిస్ట్ పాస్టర్లు, అర్సీఎం ఫాదర్స్ పాల్గొన్నారు.

ఆలయంలో కృష్ణ కిషోర్ రెడ్డి పూజలు

ప్రజాశక్తి-గిద్దలూరు

స్థానిక కొంగలవీడు రోడ్డులోని శ్రీ నారాయణ స్వామి, నాగమయ్య స్వామి వార్ల ఆలయ వార్షికోత్సవంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు ఆయనను పూలమాల, శాలువాతో సన్మానించారు.

అత్యంత చాకచక్యంగా..

(మొదటిపేజీ తరువాయి)

సుమారు 158 గ్రాముల బంగారు నగలు, రూ.1,35,000 డబ్బులు ఉన్న బ్యాగ్ పక్కన పెట్టి.. వధువరులను దీవించడానికి వెళ్లారు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సదరు డబ్బులు, బంగారు నగలు ఉన్న బ్యాగ్‌ను దొంగిలించుకొని పారిపోయారు. దీనిపై ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో కుఏసు నమోదైంది. కేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు స్వీయ పర్యవేక్షణలో, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు చెయ్యగా.. ఒంగోలు తాలుకా సీఐ టి.విజయకృష్ణ తన సిబ్బందితో ఒక ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని కోణాలలో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి, రాజ్ ఘర్ జిల్లా, సాన్సి నివాసి గ్రామంలో ముద్దాయిలు హరిఓం, వికాస్, చట్టంతో సంఘర్షణ పడిన ఇద్దరు బాలురులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20,20,000 విలువైన బంగారు నగలు, డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలులో బృందావనం కళ్యాణ మండపంలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవటంలో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు తాలుకా సీఐ టి.విజయకృష్ణ, తాలూకా ఎస్ఐలు, సిబ్బందిన ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

రూ.10 లక్షల సొత్తు రికవరీ

మద్దిపాడు: బంగారం చోరీలకు పాల్పడుతున్న ముద్దాయిని అరెస్టు చేసి పది లక్షల రికవరీ సొత్తును స్వాధీనం చేసుకున్న ఎస్ఐ వెంకట సూర్యను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 1వ తేదీన మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన మల్లిపెద్ది ధనలక్ష్మి నరసరావుపేట నుండి స్వగ్రామమైన తెల్లబాడుకు వస్తున్న క్రమంలో మద్దిపాడులో బస్సు దిగి అక్కడ నుంచి ఆటోలో తెల్లబాడుకు బయలుదేరగా వారి వద్ద ఉన్న సంచిలోని బంగారం దొంగిలించారు. వెంటనే బాధితులు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ వెంకట సూర్య తన సిబ్బందితో కలిసి అన్ని కోణాలలో సాంకేతిక పరిజ్ఞానంతో దొంగిలించిన బంగారపు వస్తువులను అమ్ముకొనడానికి వచ్చిన మహిళను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుంచి రూ.పది లక్షల సొత్తు రికవరీ చేసి బాధితులకు అప్పచెప్పారు. కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై వెంకట సూర్య, కానిస్టేబుళ్లు కరీం, సురేష్, హెూంగార్డ్ పద్మలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

CHANGE OF SURNAME

I,PAMIDI CHANDRIKA(Old Name)
W/O.PAMIDI SREEKANTH
Residing at flat no:202, 3rd Floor, Sri sai Lakshmi Enclave, Ramnagar 11th Line, Ongole,Prakasam District-523001, Andhra Pradesh.
After my marriage my surname was changed **PAMIDI CHANDRIKA**. I have got valid passport bearing no:M7717308,issued on Dt:25.03.2015 at Hyderabad, at the time of issuing passport my surname was mentioned as **PAMIDI CHANDRIKA** instead of **KANDRA CHANDRIKA.** I am herewith enclosing my Aadhar card for your kind perusal.This affidavit is submitting to the concerned Passport Authorities, Vijayawada and take necessary action in my passport and publish my Surname as **KANDRA CHANDRIKA(New Name)**
Hence after my surname known as
KANDRA CHANDRIKA (New Name)

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : CHIRALA

E.P. No.2/2025 in O.S. No.60/2012

Between:
Indian Overseas Bank, Rep.by it's Branch Manager, Chirala ... D.H.R.
V/s.
1. Kasi Sankara Sitarama Prasad, 2. Kolla Kishore Kumar ... J.D.Rs.
To
2nd J.D.R: Kolla Kishore Kumar, S/o. Late Kolla Venkateswarlu, R/o. Near Door No.23-6-38, Wood Nagar, Chirala, Within the Jurisdiction of the Chirala D.M.C.

Please take notice that the D.H.R Bank fild the above E.P. against the 2nd J.D.R for recovery of the E.P. amount and the Hon'ble Court same was posted on **23-12-2025** for your appearance in the above E.P. i.e. 2nd J.D.R at 10.30 a.m. in the above said court.

If you failed to appear in person or through an advocate on the above date, time and place. The matter will be heard and decided in your absence and appropriate orders will be passed.

(By order of the Court)

Nalluri Ramu, M.A. L.L.B.,
Advocate & Notary, Wood Nagar, Chirala
Cell: 99492 63862

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నా పేరు నక్కా యల్లమందరావు తండ్రి యస్. హెచ్. మాధవరావు, డోర్ నెంబర్,43-3-11/21, రంగుతోట, ఒంగోలు టౌన్, ప్రకాశంజిల్లా లో నివాసం నా ఆస్తి తాలుకు వివరములు గురించి డాక్యుమెంట్ రైటర్ దగ్గరకు సంప్రదించుటకు ఆటోలో వెళ్లి వచ్చుచుండగా కొత్త పట్నం బస్టాండ్ వద్ద నాయొక్క డాక్యుమెంటు నెం.236/2001 తాలుకు నాపేరుతో ద్వారా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. ఎంత ప్రయత్నించినా అది దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియ పరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
నక్కా యల్లమందరావు
తండ్రి యస్.హెచ్.మాధవరావు,
డోర్ నెంబర్, 43-3-11/21, రంగుతోట,
ఒంగోలు టౌన్, ప్రకాశంజిల్లా
సెల్ నెంబర్ : 9491709486

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

AS NO : 41/2025

రావి సురేష్ ....అప్పిలెంట్
వర్సెస్
పొన్నగంటి వెంకట నారాయణ వగైరా
... రెస్పాండెంట్లు

To
R1)పొన్నగంటి వెంకట నారాయణ
తండ్రి రామయ్య, రెండో లైను, ఇందిరానగర్,
సత్యనారాయణపురం, ఒంగోలు అను వారికి

పై నెంబరు అప్పీలు,పైఅప్పిలెంట్ మీ మీద మరియు మరియొకరి మీద13-12-2024 దిన ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారు IP 11/2018 నెంబర్‌న Pass చేయబడిన ఆర్డర్ ను setaside చేయమని పై నెంబర్ అప్పీలును దాఖలు చేయగా సదరు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల తేది 24-12-2025 న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయనులేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చక్కా బాలచెన్నయ్య
అడ్వకేట్స్, ఒంగోలు

NOTICE
IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGEONGOLE

E.A.No: 1081/2023,
E.P.No: 244/2005
IN
O.S. No: 1106/1999

Between:-
1.Thodeti Lakshmi Narasimhulu
2.Thodeti Anuradha.
.....Petitioners/Judgment debtors
And
Jallipalli Rammohana Rao
......Respondent/Decree Holder

To
Jallipalli Rammohana Rao,
S/o Veeraswamy, Hindu, Business,
Aged about 60 Years, R/o Anjaiah Road,
Ongole Town, Prakasam District.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్స్/ JDRs, లోగడ EP No : 244/2005 లో తేది:02-07-2005న ఇచ్చిన PROORDER OF ATTACHMENT ను RAISE చేయమని కోరుతూ శ్రీయుత కోర్టు వారి యందు దాఖలు చేసియున్నారు సదరు పై పిటిషన్ లో మీరు పైకోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేది 30-12-2025న వాయిదా ఉండినది కావున మీరు వాయిదా రోజున ఉదయం గం 10.30నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట హాజరై పై పిటిషన్ అమలులో ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలియజేయగలరు అట్లు గానిచో పైపిటిషన్ ను మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 30-12-2025

ఇట్లు
ఉడతా రవికుమార్
వేమరాజు శ్రీనివాసరావు
న్యాయవాదులు, ఒంగోలు

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు..

వ్యవసాయ కార్మిక సంఘం జిలాల్ల కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-దొనకొండ

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదల పొట్టకొట్టే చర్యలకు పాల్పడుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విమర్శించారు. చట్టాన్ని సమూలంగా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన జీవో కాఫీలను బస్టాండ్ సెంటర్‌లో బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గ్రామీణ పేదలకు ఉపాధిని కల్పించిన మంచి చట్టమన్నారు. వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన తర్వాత కరువు కాలంలో కష్టజీవులకు ఈ చట్టం కడుపునింపుతుందన్నారు. 2005లో వామపక్షాలు పార్లమెంట్‌లో బలమైన శక్తిగా ఉన్న క్రమంలో నాటి యూపిఎ ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందన్నారు. పేదరిక నిర్మూలన, వలసల నివారణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు, శాశ్వత ఆస్తులు సమకూర్చటం, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపర్చటం లాంటి ఉన్నతమైన లక్ష్యాలతో ఈ చట్టాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటి వరకు ఉపాధికి రూ.100 ఖర్చు అయితే 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నట్లు తెలిపారు. మార్చిన చట్టం ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమయ్య, నర్శింహులు,శ్యాంసన్, వెంకటస్వామి జల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

టంగుటూరు : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం–2005ను రద్దు చేసి, 2025 పేరుతో 197 జీవోను తెచ్చిందని, ఇది చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి. మోజెస్ ఆవేదన వ్యక్తం చేశారు. 197 జీవోను రద్దు చేయాలని కోరుతూ స్థానిక బొమ్మల సెంటర్ వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి. రాము మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఉపాధి నిధులు 90 శాతం కేంద్ర ప్రభుత్వం, 10శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉండేదని తెలిపారు. ఇప్పుడు 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. అంకయ్య, టి. సుబ్బారావు, కె యలమంద, ఎం.యానాది, ఇ.ఏసుబాబు, టి. నారాయణ రావు, సిఐటియు నాయకులు కాశీవిశ్వనాథ్, తిరుమరావు, కోదండం, శ్రీను పాల్గొన్నారు.

మద్దిపాడు : జీవో నెంబర్ 197 ను వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు కోరారు. 197 జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీల పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పామూరు : ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు 2025 పేరుతో తీసుకొచ్చిన 197 జీవోను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మలపాటి మాల్యాద్రి కోరారు. చెన్నకేశవరావు నగర్‌లో 197 జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 297 జీవోకు వ్యతిరేకంగా ఉపాధి కూలీలు అందరూ ఐక్యమై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పద్మ, జయమ్మ, కొండమ్మ నారాయణమ్మ, ప్రశాంతి, రబ్బానీ పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -మద్దిపాడు

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ అన్వేష్ కుమార్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా 104 నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ కుమార్ మాట్లాడుతూ మద్దిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు 5,574 మంది ఉన్నట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకూ పల్స్ పోలియో జరుగుతుందని దాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఆదిలక్ష్మి, డిప్యూటీ ప్రసాద్, డాక్టర్ వినీల చౌదరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రజిత కుమారి, విద్యుత్ ఎఇ చెన్నారెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మావతి, జ్యోతి, పిహెచ్‌ఎన్ ఫిలోమినా,హెల్త్ సూపర్వైజర్స్ కె.బాలకోటయ్య, ఉ. నాగరాజి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్ళూరు : ఈనెల 21న నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయాతం చేయాలని వైద్య అధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలలన్నారు. మండలంలో మొత్తం 2741 మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు కె.చంద్రశేఖర్, ఎంవి.రమణమ్మ, యు.సుశీల తదితరులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-టంగుటూరు : రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో జమ్మలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 14న కొత్తపట్నంలో నిర్వహించిన 'రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో జమ్మలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని కీడా ప్రతిభను కనబరిచారు. కె.ఆనందబాబు, ఎస్. గౌతం బ్రాంజ్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ పీడీ అశోక్ బాబును పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రాంబాబు, స్కూల్ స్టాప్ బిల్లా శ్రీనివాసరావు, రాబర్ట్, శ్రీహరి, నారాయణ, వాసంతి, శ్రీవల్లి, రమణకుమారి, నారాయణ అభినందించారు.

చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాశక్తి -చీమకుర్తి : చీమకుర్తిలోని ముత్యాల రమణయ్య కళ్యాణ మండపంలో దేదీప్య లక్ష్మి ఓణీల వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించాఉ. ఈ కార్యక్రమంలో ప్రసాద్ భాగ్యలక్ష్మి దంపతులు, యువ పారిశ్రామికవేత్తలు బొమ్మిశెట్టి రవి కిరణ్ కుమార్, నూకల సురేంద్ర కుమార్, చల్లగండ్ల హనుమంతరావు, గ్రంధి శ్రీహరిపాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు టోల్ ప్లాజా వద్ద సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య గురువారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనాలను నడుతుపుతున్న వారిని ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించడం వల్లే కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. వాహన చోదకులు రహధారి భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి ఎస్ఐ బి. మహేంద్ర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్ణచంద్రరావును కలిసిన ఓలేటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ ఉపసర్పంచ్ గా ఇటీవల ఎంపికైన ఓలేటి రవిశంకర్‌రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దామచర్ల పూర్ణచంద్రరావు ఉపసర్పంచి ఒలేటి రవిశంకర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య, నాయకులు కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, సుదర్శి ప్రసాదరావు, ఇమ్మడిశెట్టి రామారావు, షేక్ యస్ధాని పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఐటి గ్రామ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన కొరియా యాదగిరి(26) పుల్లలచెరువు మండలంలో వరి కోత యంత్రం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఐటివరం గ్రామ సమీపంలో వరి కోత కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే మృతిచెందాడు. పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.


కప్ సాధించిన ఉపాధ్యాయుల జట్టు

క్రికెట్ విజేత శింగరాయకొండ జట్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వమించారు. ఈ పోటీల్లో శింగరాయకొండ మండల ఉపాధ్యాయుల (జట్టు ఎంఇఒ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఒంగోలు జట్టు పై శింగరాయకొండ జట్టు సమైక్య ప్రతిభ కనబరిచి స్పష్టమైన ఆధిక్యతతో గెలుపొందింది. విజేతలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సహ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు మాట్లాడుతూ తమ విజయానికి సహకరించిన సహచర ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, అధికారుకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

ముందు వెళ్తున్న వాహనాన్ని బైకు ఢీకొన్న ఘటనలో బిటెక్ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన టంగుటూరు టోల్ ప్లాజా సమీపంలో బుధవారం బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. టంగుటూరు పంచాయతీలోని ముత్తరాజుపాలెంనకు చెందిన అనుమల అరుణ్ చంద్ (18) వల్లూరు సమీపంలటోని పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ మెదటి సంవత్సరం చదువుతున్నారు. స్నేహితులను కలిసిందేందుకు బైకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తూ ముందు వెళ్తున్న లారీ ఢీకొన్నాడు. అక్కడికక్కడే మృతిచెందాడు. టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి -మద్దిపాడు

రౌడీ షీటర్లు సత్రప్రవర్తన కలిగి ఉండాలని ఎస్ఐ వెంకట సూర్య చెప్పారు. మద్దిపోలీసు స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి తగాదాలకు పాల్పడ కూడదన్నారు. ప్రజల స్వేచ్ఛకు ఎలాంటి బంధం కలిగించకుండా ఉండాలన్నారు. చిన్నపాటి తప్పులను కూడా ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ :శింగరాయకొండ సిఐ కార్యాలయంలో రౌడీ షీటర్లకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హాజరత్తయ్య మాట్లాడుతూ రౌడీ షీటర్ల కదలికపై నిఘా ఉంటుందన్నారు. రౌడీ షీటర్లు అరాచకాల పాల్పడితే జైలుకు పోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర పాల్గొన్నారు.

ముండ్లమూరు : దర్శి సర్కిల్ పరిధిలోని దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. దర్శి సిఐ వై.రామారావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్రప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు ఎస్ఐ కె.కమలాకర్, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జున్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12,13,14 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరంలో అండర్ –17 రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరపున ప్రతినిధ్యం వహించిన మండలపరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ.అరుణ్ కుమార్, గుమ్మా కీర్తన ఉత్తమ ప్రతిభ కనపరిచారు. రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరు 2026 జనవరి 6 నుంచి 9 వరకూ చత్తీస్‌ఘడ్‌లో జరగబోయే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు చుండూరి చలపతి తెలిపారు.రాష్ట్ర జట్టుకు ఎంపికయిన విద్యార్థులను పీడీ కౌసల్య, అచ్యుత్‌రావు, వెంకట్రావు, శ్రీనివాసులు, సునంద, పుష్పవల్లి, భాగ్యలక్ష్మి, సుమ, సుభాషిణి, సుధీర్, సుబ్రహ్మణ్యం అభినందించారు.

సురక్షితమైన నీరు అందించాలి

ప్రజాశక్తి- కొత్తపట్నం

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని డిపిఒ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని కె.పల్లిపాలెం గ్రామపంచాయతీని బుధవారం సందర్శించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపర్చా లన్నారు. తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి. శ్రీకష్ణ , ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవో జి. నాగేశ్వరరావు, మత్స్యకార సంఘం నాయకుడు పేరయ్య, మాజీ సర్పంచి నాయుడు ప్రభు ప్రకాష్, చాపల జాలరాం, పిన్ని దేవప్రసాద్ , ఎంపిటిసి పిన్ని నరసింహారావు, ఎస్.బాలకోటయ్య , ఎ. గౌతమ్ రాజు, సంపత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

19న అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - బల్లికురవ

ఈనెల 19న మండలంలోని వైదన గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రానున్నట్లు టిడిపి బల్లికురవ క్లస్టర్ ఇంచార్జ్ మలినీడి గోవిందరావు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు తెలిపారు. టిడిపి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.



మంత్రి రవికుమార్

ఎస్‌బిఐ పథకాలు ఉపయోగించుకోవాలి


ప్రజాశక్తి - అద్దంకి

జియో, స్టేట్ బ్యాంకు పథకాలు ప్రజల వినియోగించు కుని ఆర్థిక లాభాలు పొందాలని పొందాలని ఎస్‌బిఐ ఎల్‌హెచ్‌ఓ చీఫ్ మేనేజర్ మద్దు కుమారి అన్నారు. పట్టణంలోని ఎస్‌బిఐ బ్రాంచ్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 23 వరకు ఈ మహోత్సవాలు జరుగుతాయని బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ తెలిపారు. శ్యామలాదేవి మాట్లాడుతూ రైతులకు ఎస్‌బిఐ పథకాలు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించటం వలన ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రవికుమార్, పిఎల్ ప్రవీణ్ కుమార్, ఎపిఎం జి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

చేపల చెరువులు పరిశీలన

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని తమ్మవరం, అనమలమూరు గ్రామాల్లో చేపల చెరువులను తహశీల్దారు జివి సుబ్బారెడ్డి బుధవారం పరిశీలించారు. రిజర్వాయర్లో చేపల చెరువులు సాగు చేస్తున్నారని తెలిసి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా చెరువులు సాగు చేస్తున్నారో వారిపై పై అధికారులకు నివేదికలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి ఎం శ్రీనివాసరావు, సర్వేర్ శేఖర్, విఆర్ఓ ఎలమంద పాల్గొన్నారు.



సూచనలిస్తున్న డిఎస్‌పి రామాంజనేయులు

హెల్మెట్ లేకుంటే జరిమానా

ప్రజాశక్తి- సంతమాగులూరు

హెల్మెట్ లేకుండా రోడ్డు ఎక్కిన వాహన సోదకుడికి రూ.వెయ్యి జరిమాన విధిస్తున్నట్లు బాపట్ల డిఎస్పి జి రామాంజనేయులు తెలిపారు. మండలంలోని పుట్టావారి పాలెం సమీపంలోని ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి, సిఐ వెంకటరావు, ఎస్‌ఐ పట్టాభిరామయ్య, బల్లికురవ ఎస్‌ఐ నాగరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి భీమా సంకల్ప్ డ్రైవ్

ప్రజాశక్తి - నిజాంపట్నం

భీమా సంకల్ప్ మెగా డ్రైవ్‌ను ఈ నెల 18 నుంచి 20 వరకు స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో నిర్వహిస్తున్నట్లు పోస్ట్‌మాస్టర్ సయ్యద్ నజీర్ బుధవారం తెలిపారు. తపాలా శాఖ ద్వారా అందిస్తున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలు ప్రభుత్వ ఉద్యోగులు, చిరుద్యోగులు, సాధారణ ప్రజలకు సంపూర్ణ భద్రత కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలు అమలులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పోస్ట్‌మాస్టర్ సయ్యద్ నజీర్

సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పర్చూరు

సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని స్థానిక బొమ్మల సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. సిఐటియు పతాకాన్ని సిఐటియు మండల కార్యదర్శి కొమ్మినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య మాట్లాడారు. ప్రభుత్వం కార్మిక ఉద్యోగులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అనినారు. లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక హక్కులు కాల రాస్తుందని అన్నారు. పని గంటలు పెంచి యాజమాన్యాలకు సేవ చేయడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగులపై ప్రభుత్వాలు చేస్తున్న దాడులపై మహాసభల్లో చర్చ జరుగుతుందని అన్నారు. దేశవ్యాప్త పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పతాకాల ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎం డేవిడ్, రోశయ్య, చిమట వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు మధుబాబు, మార్కెట్ యార్డ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పోతురాజు, రిక్షా కార్మికులు ఏసుబాబు పాల్గొన్నారు.



పర్చూరులో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

యానాదులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో యానాదులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు కనీసం గుర్తింపు కార్డులు మంజూరు చేయకపోవడంతో అనేక సంక్షేమ పథకాలకు అనాదిగా యానాదులు దూరం అవుతున్నారని గిరిజన (యానాదుల) యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎందేటి వెంకటసుబ్బయ్య అన్నారు. పట్టణంలోని ఎన్జీఓ భవన్‌లో గిరిజన (యానాదుల) యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు యానాదులను ఓటు బ్యాంకుగా వాడుకుంటుకున్నారే తప్ప పట్టించుకునే నాధుడే లేడన్నారు. తరాలు మారుతున్నా యానాదుల అభివృద్ధిపై ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. అధిక సంఖ్యలో ఉన్న యానాదులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ గిరిజన చట్టాల పట్ల యానాదులు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. రానున్న తరాలకు ఉపయోగపడే విధంగా తమ పిల్లలను చదివించాలని అన్నారు. యానాదుల యూత్ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి గోపి, మహిళా అధ్యక్షులు మరియమ్మ, పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.



సమావేశమైన యానాదులు

శాస్త్ర సాంకేతిక రంగాల వైపు దృష్టి సారించాలి

ప్రజాశక్తి - బల్లికురవ

అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థుల్లో అవగాహన పెంచుకోవటం అభినందనీయమని తహశీల్దారు రవి నాయక్ అన్నారు. మండలంలోని కొణిదెన ఉన్నత పాఠశాల్లో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థుల రూపొందించిన వైజ్ఞానిక నమూనాలు పరిశీలించారు. నేటితరం విద్యార్థులు క్వాంటం వ్యాలీ అవగాహన పట్ల ఆసక్తి చూపుతున్నారంటే, శాస్త్ర సాంకేతిక రంగాల వైపు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శ్రద్ధ చూపటం శుభపరిణామం అన్నారు. ఎంపిడిఒ కుసుమ కుమారి మాట్లాడుతూ వ్యవసా యం, వైద్యం, శాంతి భద్రతల రంగాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకునే వైజ్ఞానిక రంగం పట్ల విద్యార్థులు మరింత శ్రద్ధ చూపాలని అన్నారు. నిజ జీవిత సమస్యలకు, వినూత్న పరిష్కారాలు చూపటం వైజ్ఞానిక రంగం ద్వారానే సాధ్యమవుతుందని వివరించారు. పాఠశాల స్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో తమ వైజ్ఞానిక ప్రతిభ చాటి చెప్పటం ద్వారా భావి భారతావనికి దిశా నిర్దేశం చేసే శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అన్నారు. ఈ సందర్భం గా నిర్వహించిన ప్రదర్శనల్లో గ్రూపు ఆక్టివిటీలో అంబడిపూడి, వల్లాపల్లి, ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రథమ బహుమతి సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ అధికారిగా రామాంజనేయులు, ఎంఈఓ కె శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, విద్యార్థుల పర్యవేక్షకులు అచ్యుత మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ కుసుమకుమారి

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - మార్టూరు

దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ సిహెచ్ వస్రం నాయక్ కోరారు. మండలంలోని కోలలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో సర్పంచి మోరపాకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులు 45 మందికి స్టడీ మెటీరియల్ బుధవారం అందచేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోరపాకుల వెంకటస్వామి, రమేష్ చక్రవర్తి జ్ఞాపకార్థం ప్రతి ఏట 10వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ సతీష్ కుమార్ స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు ప్రశంసించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సిటీ అధ్యక్షులు తాటి నాగార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఇఒ వస్రం నాయక్



వైఎస్ జగన్ మోహనరెడ్డిని కలిసిన వెంకటేష్

జగన్‌ను కలిసిన వెంకటేష్

ప్రజాశక్తి - చీరాల

వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహనరెడ్డిని ఆయన నివాసంలో వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కొద్ది సేపు చర్చించినట్లు సమాచారం. కార్యకర్తలను ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిసింది.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారి పాలెం కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తాము ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు బాపట్ల డిఎస్పి జి రామాంజనేయులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం విచ్చేసిన ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో సమీక్షించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఆయనను స్థానిక పోలీస్ సిబ్బంది గౌరవ వందనంతో స్వాగతించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించినట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉందన్నారు. సంతమాగులూరు సర్కిల్ పరిధిలో అద్దంకి, నార్కెట్‌పల్లి, గుంటూరు, కర్నూలు ప్రధాన రహదారులు విస్తరించి ఉన్నందువల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు అన్నీ తక్షణమే తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాద నివారణకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రయాణంలో భద్రత నిబంధనలు పాటించాలని, పోలీసు సిబ్బంది, టోల్‌గేట్ సిబ్బంది ప్రజలతో మమేకమై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ కె వెంకటరావు, ఎస్‌ఐ పట్టాభిరామయ్య, బల్లికురవ ఎస్‌ఐ నాగరాజు, మార్టూరు సిఐ శేషగిరిరావు పాల్గొన్నారు.



డిఎస్‌పి రామాంజనేయులు



వైద్యశిభిరం ప్రారంభిస్తున్న సర్పంచి వడ్డీ లక్ష్మోజి

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని వడ్డీవారిపాలెంలో సత్య సాయి ట్రస్ట్ సౌజన్యంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా గ్రామంలో పశువులుకు ఉచిత గర్భకోశా సంబంధిత వ్యాధులు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 47 మంది రైతులకు సంబంధించిన 134 పశువులకు పరీక్షించినట్లు స్పెషలిస్ట్ డాక్టర్ సుధాకర్ తెలిపారు. శిబిరాన్ని సర్పంచ్ వడ్డీ లక్ష్మోజీ, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బి వేణు గోపాల్, సహాయ సంచాలకులు డాక్టర్ బి నాంచారయ్య బుధవారం ప్రారంభించారు. సత్య సాయి ట్రస్ట్ ఎదకు రావటానికి మందులతో పాటు 70 జామ మొక్కలు అందించారని తుమ్మల పశు వైద్య అధికారి మీనాక్షి దేవి తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హేమా ప్రియ, డాక్టర్ రోషన్ బేగ్, డాక్టర్ మహేష్, ఎహెచ్‌ఎలు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహం నిర్వహణ భేష్

ఆకస్మిక తనిఖీలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న లక్ష్మానాయక్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గహం 'ఆనంద నిలయం' నిర్వహణ పట్ల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్ సంతప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన బుధవారం నాడు హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వంటగది, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్టోర్ గదిని పరిశీలించారు. వసతి గహంలో నివసిస్తున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? ప్రతినెలా వైద్యుల సందర్శనలు జరుగుతున్నాయా? ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి? వంటి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు వసతులు బాగున్నాయని, ప్రతినెలా వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. భోజనం మెనూ ప్రకారమే అందిస్తున్నారని ఆయన నిర్ధారించారు. వసతి గహాల్లో విద్యార్థులకు కల్పించే సౌకర్యాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం ఈ బాలికల వసతి గహంలో మొత్తం 102 మంది విద్యార్థులు నివసిస్తున్నారని హాస్టల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వసతి గహ సంక్షేమాధికారి డి. దుర్గాలక్ష్మి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు


వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

టీచర్స్ గిల్డ్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. ఆ మేరకు బుధవారం నాడు జిల్లా అధ్యక్షులు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించి ఒకే చోట పని చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్-1 ప్రకారం మండల విద్యాశాఖ అధికారులు గుర్తించిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సీనియారిటీ జాబితా రూపొందించి, మండలాల వారీగా ఉపాధ్యాయుల సంఖ్యను జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఇప్పటికే ఖరారు చేసిందని గిల్డ్ నేతలు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో అసలు విద్యార్థులు లేని 14 ఎయిడెడ్ పాఠశాలల్లో, అలాగే 40 మందిలోపు విద్యార్థులు ఉన్న 42 ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి విద్యా వ్యవస్థను బలహీనపరుస్తోందని విమర్శించారు. మొత్తం 165 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించి, విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో శాశ్వతంగా ఒకే స్థానంలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన విద్యాశాఖాధికారి సివి రేణుక ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుని ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఉపాధ్యాయుల సరైన వినియోగం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని స్పష్టం చేశారు.

రైల్వే శాఖ మంత్రిని కలిసిన మాగుంట



రైల్వే శాఖ మంత్రిని కలిసిన లోకేష్, మాగుంట

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చెందిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు..

నైపుణ్య శిక్షణా కేంద్రాలపై మాగుంట ప్రశ్న

దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ పేద యువత కోసం ఏర్పాటుచేసిన నైపుణ్య కేంద్రాలు, శిక్షణ, కోర్సులు, అధ్యాపకులు, ఉద్యోగాలు, కొత్త కేంద్రాలు, అవగాహన పెంపుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివద్ధి, వ్యవస్థాపక శాఖ సహాయక మంత్రి జయంత్‌చౌదరి సమాధానమిచ్చారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా దారిద్ర రేఖకు దిగువనున్న గ్రామీణ కుటుంబాల పేదరికాన్ని తగ్గించి ఉపాధి అవకాశాలను అందించడం ఈ నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వీటిలో యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర నైపుణ్యాభివద్ధి వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ పి.యం. కౌశల్ వికాస్ యోజన, జన్ శిక్షన్ సంస్థాన్, నేషనల్ ట్రైనింగ్ ప్రమోషన్, క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ మొదలగు పథకాలను పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ 4 పథకాలలో దేశం మొత్తంలో 90,648 కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,154, ప్రకాశం జిల్లాలో 39 ఏర్పాటయ్యాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పి.యం. కౌశల్ వికాస్ యోజన పథకంలో 66,607 మంది, జన్ శిక్షణ సంస్థ పథకంలో 34,456 మంది, నేషనల్ ట్రైనింగ్ ప్రమోషన్ పథకంలో కల 35,188 మంది, క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ పథకంలో 1,68,230 మంది అభ్యర్థులు నైపుణ్య శిక్షణ పొందారని తెలిపారు. ప్రపంచ అవసరాలకు తగినట్లు అనేక వత్తి విధ్య, అవగాహన, శిక్షణ సమావేశాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

108 ఉద్యోగులపై వేధింపులు నిలిపేయాలి

- జీతాల కోతలు-కిలోమీటర్ల నిబంధనలు రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్



మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

108 ఉద్యోగులపై యాజమాన్య వేధింపు చర్యలు నిలుపుదల చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. బుధవారం నాడు ప్రకాశం జిల్లా 108 ఉద్యోగుల సమావేశం ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బి. భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ 108 నిర్వహణ భవ్య యాజమాన్యం అధీనంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టుగా మారిందని తీవ్రంగా విమర్శించారు. పనిష్మెంట్ల పేరుతో జీతాల్లో కోతలు విధించి వేదింపులకు గురి చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఒక రోజు పర్మిషన్‌తో సెలవు తీసుకుంటే రెండు రోజుల వేతనం కోత విధించడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటివరకు పెరుగుతున్న ధరలతో సంబంధం లేకుండా రిలీవింగ్ బిల్లులు, టీఏలను ఇష్టానుసారంగా ఇచ్చారని, 12 గంటల డ్యూటీకి రూ.175, 24 గంటల డ్యూటీకి రూ.250లు ఇచ్చే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు 15-25 కిలోమీటర్ల నిబంధనలు విధించి 12 గంటలకు రూ.100, 24 గంటలకు రూ.150 మాత్రమే చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించడం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా టీఏలు పెంచాలని, కిలోమీటర్ల నిబంధనలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తక్కువ కిలోమీటర్ల నిబంధనలతో ఉద్యోగులు వాహనం వదిలి ఇంటికి వెళ్లి భోజనం చేసుకునే పరిస్థితి లేదని, వాహనం దగ్గరే రోజు మొత్తం గడపాల్సి వస్తోందని తెలిపారు. చాలా కాలంగా పని చేస్తున్న ఇఎంటీ లు, పైలెట్లకు కొత్తగా పరీక్షలు నిర్వహించిన పాస్-ఫెయిల్ పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా ఉద్యోగ భద్రతపై భయాందోళనలు సష్టిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఆరు నెలలు గడిచినా అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వకపోవడం, జీతాల్లో కోతలు కొనసాగించడం కార్మిక చట్టాలకు విరుద్ధమన్నారు. తక్షణమే కార్మిక నిబంధనల ప్రకారం వ్యవహరించకపోతే ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గత అరవింద్ యాజమాన్యం నుంచి రావలసిన గ్రాట్యూటీ, ఎరన్డ్ లీవ్స్ డబ్బులు ఇప్పటికీ చెల్లించలేదని పేర్కొంటూ, ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ బకాయిలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. భవ్య యాజమాన్యం కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేయాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నా గాలి రెడ్డి మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి 108 ఉద్యోగులందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. యూనియన్ ఇటీవలి కాలంలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని, జనవరి 4న జరిగే కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కే.ఆదామ్, కే.నాగరాజు, ఎండి.దినేష్ తదితరులు హాజరయ్యారు.

మహాసభల జయప్రదానికి ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు హౌసింగ్ బోర్డ్, భాగ్యనగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి. మహేష్ మాట్లాడుతూ, డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమ నిర్మాతలు, ప్రముఖ కార్మిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక-ప్రజావ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్స్, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, రైతన్న చట్టాలు వంటి సమస్యలపై ఈ మహాసభలు విస్తతంగా చర్చించనున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజాపోరాటాలకు సన్నద్ధమయ్యే దిశగా ఈ మహాసభలు కీలక వేదికగా నిలవనున్నాయని వివరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీ. రమేష్, తంబి శ్రీనివాసులు, మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్ష-కార్యదర్శులు టి. విజయమ్మ, జి. నరసింహ, నాయకులు కే. గోపి, కే. మోహన్ రావు, ఆర్. రాములు, ఆర్. శ్రీనివాసరావు, కె. సాల్మన్, బి. సంతోషమ్మ, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, వై. రవి, అంకరాజు, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణ ఎంతో కీలకం

- చెత్త నుండి సంపద పొందొచ్చు..
- కమిషనర్ వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘంలో ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు బుధవారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని శానిటరీ, అమినిటీ మరియు వెల్ఫేర్ సెక్రటరీలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారు ఈ శిక్షణ అందించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలుగా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చినప్పుడు వారికి అందించాలని కోరారు. స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ.. తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణ ఇచ్చారు. యం.యస్.డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ కె.శ్రీనివాస్, హరీష్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

పేద విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తాం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనూరు, యద్దనపూడి ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, దేవేంద్ర మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమైన పరీక్ష ఫీజులు తాము చెల్లిస్తామని తెలిపారు. వికలాంగులకు సదరం సర్టీకెట్లు అవసరం అన్నారు. ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం శ్యాం ప్రసాద్, ఐఇఆర్‌పిలు సురేఖ, చంద్రశేఖర్, గీతిక, సిడబ్ల్యుఎస్‌ఎన్ పిల్లలు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



చెరువు పరిశీలిస్తున్న తహశీల్దారు సుబ్బారెడ్డి

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సైన్సు ఉపకరణాల ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ కలిగి మరింత ఉత్సాహంగా సైన్స్ పరిజ్ఞానం పొందుతారని ఎంఇఒ పి లాజర్ అన్నారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ బుధవారం నిర్వహించారు. గుళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సైన్సు ప్రయోగాలు ప్రదర్శించారు. ఎంఇఒ టి నవీన్ కుమార్ సైన్స్ ప్రదర్శన తిలకించారు. గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ, కావూరు వినయాశ్రమ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ద్వితీయ, కావూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. కార్యక్రమంలో సైన్స్ కోఆర్డినేటర్ కుంచా వెంకట రామ మోహనరావు, హెచ్‌ఎం కె కవిత, కాటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పీజీ డిప్లమా కోర్సును ప్రారంభిస్తున్న విసి

పీజీ డిప్లొమా కోర్స్ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో తొలిసారిగా పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ఫుడ్ సేఫ్టీ క్వాలిటీ పంటకోత అనంతరం సాంకేతిక పీజీ డిప్లమా కోర్సును ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిఆర్ శారద జయలక్ష్మి దేవి ప్రారంభించారు. కార్యక్రమంలో డిన్ ఆఫ్ పీజీ స్టడీస్ ఎవి రమణ, ఆహార సాంకేతిక విభాగం డీన్ భీమ్, డీడీ స్మిత్, ఎంఎస్‌స్ బేగ్, ఎల్ ఏడుకొండలు, బి రవిబాబు, బి శ్రీనివాసులరెడ్డి, ఎస్ విష్ణువర్ధన్, కె లావణ్య, కె కృపావతి పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై శిక్షణ

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, ఆరోగ్య సిబ్బందికి ఈ ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం గురించి బుధవారం శిక్షణ నిర్వహించారు. డాక్టర్ శ్రీహర్షణ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది పోలియో బూతుల వద్దకు వచ్చిన చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకున్న వారు కాకుండా మిగిలిపోయిన పిల్లల కోసం ఇంటింటికి వెళ్లి తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.

పేరం గరుడాచలం సత్రాన్ని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణం నడిబొడ్డున ఉన్న పేరం గరుడాచలం తూర్పు సత్రం స్థలాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సత్రం స్థలాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కమిటీతో పాటు తూర్పు సత్రం నిర్వహణకు మరో 9 మందితో కూడిన ప్రత్యేక పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. స్థలంలో వ్యాపారాలకు షాపుల నిర్మాణం చేపడతామని అన్నారు. ప్రజల కోసం అత్యాధునిక సింథటిక్ వాకింగ్ ట్రాక్, అందమైన పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రాంతం మొత్తాన్ని 'పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం' పేరుతో పట్టణంలోనే ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పట్టణ అభివృద్ధికి భూములు దానం చేసిన గొప్ప వ్యక్తుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా ఆస్తులను పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడేలా చేయడం తమ బాధ్యత అన్నారు. రూ.70 లక్షలతో కర్మకాండలు



పేరం గరుడాచలం విగ్రహానికి నివాళి

చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు, పురాణ కాలక్షేప మండపం నిర్మిస్తున్నామని అన్నారు. ఆయా పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఆక్రమణలకు తావు లేకుండా పారదర్శకమైన తూర్పు సత్రం అభివృద్ధి పనులు చేపడతామన్నారు. తొలుత తూర్పు సత్రం ప్రాంగణంలో పేరం గరుడాచలం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తూర్పు సత్రం చైర్మన్ తులసీ కుమారి, తూర్పు సత్రం సభ్యులు, దేవాదాయ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అల్లూరికి అండగా ఉన్న ఫజులుల్లా ఖాన్

ప్రజాశక్తి - మార్టూరు

అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా జీవిత చరిత్రను పరిశోధించి అనేక వ్యయ ప్రయాసలు ఎదుర్కొని మరుగున పడిన చరిత్రను వెలుగులోకి తెచ్చిన రచయిత సయ్యద్ నశీర్ అహ్మద్ అభినందనీయుడని సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు షేక్ మహ్మద్ బాషా తెలిపారు. ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో మార్టూరు గన్నవరం రోడ్డులో నిర్వహించిన పుస్తకావిష్కరణలో మహమ్మద్ భాషా మాట్లాడారు. అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ బ్రిటిష్ ప్రభుత్వంలో డిప్యూటి కలెక్టర్‌గా పనిచేస్తూనే రంపచోడవరం ఏజెన్సీలో సాయుధ పోరాటానికి అల్లూరి సీతారామరాజుకు సహకారం అందించిన స్ఫూర్తిని నేటి యువతరం అందుకోవాలని అన్నారు. షేక్ మదీనా బ్రిటిష్ ప్రభుత్వంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి, ఉద్యోగ విరమణ తర్వాత అల్లూరికి తుపాకీ పేల్చడం నేర్పిన వ్యక్తి అన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో హిందూ, ముస్లింల ఐక్యతకు మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. నేడు



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

దేశాన్ని ఏలుతున్న బిజెపి పాలకులు ముస్లింలను దేశద్రోహులుగా, 2వ తరగతి పౌరులుగా చిత్రీకరించి, వారి సంస్కృతిని, ఆహారాన్ని, ఆచార వ్యవహారాలను ఆర్‌ఎస్‌ఎస్ చెప్పినట్లు చేయాలంటున్నారని విమర్శించారు. ప్రజల మధ్య అనైక్యత సృష్టించి పబ్బం గడుపుకుంటున్న ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిజాన్ని నేటి యువతరం గ్రహించి, ఓడించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమాల కాంతారావు, దేవరపల్లి రాము, ఏసురత్నం, ఖాజా, వలిఖాన్, బాబుఖాన్, వెంకట్రావు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక విజ్ఞానభారతి హై స్కూలులో పెన్షనర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరావు అధ్యక్షతన జరిగిన సభలో సీనియర్ విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పి శివ ఆంజనేయ ప్రసాద్, ఎం నాగ భూషణరావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జె గంగాధరరావు, మేజర్ డాక్టర్ తోట రోశయ్య, తలశిల భూపేంద్ర, బాల సుబ్బారావు, సి రవీంద్ర కుమార్, పీ



సన్మానం చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

గిరిజ శంకరరావు, తోటకూర మాధవరావు, నాగ శిరోమణి, డాక్టర్ రేవతి, పీ గోపినాధ్ పాల్గొన్నారు.

ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక మండల సమాఖ్య పరిధిలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి, గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె రవీంద్ర, డి మస్తానరావు జి శేషగిరిరావు, కె గాంధీ, జి శేషవతారం, డి బాబురావు, మండల సమైక్య ఈసి సభ్యులు, విఒఎలు, అకౌంటెంట్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

పంగులూరు : సమాజంలో శాంతిస్థాపనను చేసేందుకు క్రీస్తు మరణించారని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు, ఎపిఒ కె సంతోషం, గుర్రం ఆదిశేకర్, పాస్టర్ కె ప్రభాకర్, పాస్టర్ వి రవి, డిప్యూటీ ఎంపిడిఒ సుమంత్, చినమల్లవరం కార్యదర్శులు నిర్మల, ఎలిన్ కుమార్ పాల్గొ న్నారు. కార్యదర్శి బి రాంబాబు, రేణింగవరం లాం సునీతను సన్మానించారు.

మెదరమెట్ల : కొరిసపాడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్టమస్ ఘనంగా నిర్వహించారు. అధ్యక్షురాలు సాదినేని ప్రసన్నకుమారి, జడ్పిటిసి తుళ్లూరి వెంకటరమణ, ఎంఇఒ ఎల్ పున్న య్య, శోభా రాణి, వెలుగు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కాకి రవికుమార్, స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్రావు, ఏపిఎం పి మాణిక్యరావు, సీసీలు బ్రహ్మయ్య, సాంబయ్య, శ్రీనివాసరావు, సునీత, శ్రావణి సంధ్య పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. బెంగుళూరు పాస్టర్ కె జాన్ క్రీస్తు సందేశం వినిపించారు. కె విజయ్ కుమార్, కె కిరణ్, డిటి సుధారాణి, ఎలక్షన్ డిటి మాధవి, అరుణ, సర్వేయర్ సిహెచ్ సురేష్ బాబు, విఆర్ఒ వి శ్రీనివాసరావు, హుస్సేన్, పి నవీన్, ఎం కవిత పాల్గొన్నారు.




చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలానికి చెందిన 5 గురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు మంజూరైన సిఎం సహాయ నిధిని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అందజేశారు. మండలంలోని జువ్వలపాలెంకు చెందిన మండవ వెంకట సుబ్బారావుకు రు.64,578, కిష్కింధపాలెంకు చెందిన కొల్లి శాంతకుమారికి రూ.48,830, కొల్లూరుకు చెందిన బండి లక్ష్మికి రూ.30వేలు, చిలుమూరుకు చెందిన కంభం సంతోషంకు రు.35వేలు, సుగ్గుణలంకకు చెందిన సుగుణ శాన్వికకు రు.30,786 కలిపి రూ.2,09,194 విలువైన చెక్కులు అందజేశారు.



వెంకటలక్ష్మికి ఎల్ఓసి అందజేస్తున్న నాయకులు

పంగులూరు : ప్రజల ఆరోగ్యాలను కాపాడటం కోసం మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి చేస్తున్నారని ముప్పవరం సొసైటీ ప్రెసిడెంట్ అల్లంనేని బ్రహ్మానంద స్వామి, తెలుగుదేశం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహనరావు అన్నారు. ముప్పవరంకు చెందిన దాసరి గోపి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం స్థానిక నాయకులను కలువగా విషయాన్ని మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి చొరవ తీసుకొని దాసరి గోపి ఆపరేషన్ చేయించుకోవడానికి రూ.70 వేలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్ఒసి లెటర్ అల్లంనేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహన్రావు చేతుల మీదగా గోపి భార్య వెంకటలక్ష్మికి అందజేశారు. తన భర్త ఆరోగ్యం కోసం రూ.70వేలు మంజూరు చేయించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రౌతు నరేంద్ర, వేల్పుల స్వామి పాల్గొన్నారు.



ర్యాలి నిర్వహిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

టీబీపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాల్లో జిల్లా టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి సోమలా నాయక్ ఆదేశానుసారం మేరా మై భారత్ వాలంటీర్స్, నిక్షయ మిత్ర ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వాలంటీర్స్‌కు టీబి వ్యాధిపై అవగాహన కల్పించారు. నగరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీబీ వ్యాది పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. పబ్లిక్, ప్రైవేట్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ డి కార్తీక్,సీనియర్ టిబి సూపర్వైజర్ జి వెంకటేశ్వరరావు, ఎస్‌టిఎల్ఎస్ టి గాలిబ్, ఎఎం సిహెచ్ఓ కె రాజేశ్వరి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, ఎన్‌సిసి ఆఫీసర్ బి సాంబమూర్తి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దీపక్ రెడ్డి తెలిపారు.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి - పర్చూరు

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మండలంలోని వివిధ శాఖల సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ప్రతి కుటుంబం ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, నివాస సదుపాయాల సమాచారాన్ని ఒకే డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేసే లక్ష్యంగా ప్రభుత్వం సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. భవిష్యత్తులో కొత్త పథకాలు రూపొందించేందుకు అవసరమైన డేటా కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీఒ జివిస్డబ్ల్యూఎస్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేనందు వ్యక్తిగత వివరాలు పొందుపర్చాలని తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారావు, ఏఓ శకుంతల పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ప్రజల సమగ్ర వివరాలు తెలుసుకొని వారికి అవసరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తుందని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఒలు ఎం అబ్దుల్ రహమాన్, కెజివి శ్రీనివాసన్, మాస్టర్ ట్రైనర్ ఫణి గోపాల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ తిరుమలరావు మాట్లాడుతూ పసుపుగల్లు సొసైటీ ఆధ్వర్యంలో వేముల, వేముల బండ రైతు సేవ కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. క్వింటా రూ.2389 ఉందని అన్నారు. రైతులు మద్దతుకు పంట అమ్ముకోవాలంటే ఈ-పంట పంటల నమోదు చేసుకోవాలని అన్నారు. రైతు సేవ కేంద్రంలో విఎఎ, గ్రామ ఉద్యాన సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కనీస గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చని అన్నారు. ఇచ్చిన వాట్స్ ఆప్ నెంబర్ 7337359375 మెసేజ్ చేసి పంట అమ్ముకొనుటకు నమోదు చేసుకునే సదుపాయం ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ ఆఫ్రిన్, శ్రీదేవి పాల్గొన్నారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

స్వయం జ్యోతి మహిళా మండలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు చక్రాయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం నిర్వహించారు. డిసెంబర్ 31వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎఇఒ కెవి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండలి అధ్యక్షురాలు బి కీర్తన మాట్లాడుతూ పటేల్ జీవితం దేశ ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఆయన స్ఫూర్తిని, దృఢ సంకల్పాన్ని విద్యార్థులకు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. స్వయం జ్యోతి మహిళా మండలి' కార్యదర్శి పవిత్ర మాట్లాడుతూ భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనం భారత చరిత్రలో ఒక స్వర్ణాధ్యాయం అన్నారు. 560కి పైగా సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి నేటి భారతావనికి ఆయన పునాది వేశారని అన్నారు. కార్యక్రమంలో కె వీరాంజనేయులు, వి ప్రమీలరాణి, షేక్ షంషుద్దీన్, బిసిహెచ్ అంకారావు, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'మన డబ్బు - మన లెక్కలు' అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

గ్రామాల్లో పొదుపు సంఘ సభ్యులకు 'మన డబ్బులు, మన లెక్కలు' పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని ఐబి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె రవికుమార్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో అద్దంకి, జె పంగులూరు మండలాలకు చెందిన గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు, మన లెక్కలు, లోకోస్, ఎంబికె 2.0 కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించారు. ఆ యాప్ ద్వారా సులభ పద్ధతిలో నగదు లావాదేవీలు తెలుసుకోవచ్చని అన్నారు. లీగల్ కో ఆర్డినేటర్ కోరే విజయ భాస్కర్, ఓ శ్రీనివాసరావు మన డబ్బులు, మన లెక్కలు, లోకోస్ యాప్ నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అద్దంకి, జె పంగులూరు ఎపిఎంలు జ్యోతి ప్రసాద్ బాబు, చవలం కోటేశ్వరరావు, సీసీలు చాట్ల సాల్మన్, విజయరాణి, బ్రహ్మయ్య, వెంకయ్య, యేసయ్య, అకౌంటెంట్ శ్యామల, అనూష పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - పంగులూరు



ముప్పవరం ఆరోగ్య ఉప కేంద్రం

గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని సురక్షితంగా కాపాడగలుగుతున్నామని వైద్య సిబ్బంది తెలిపారు. సీజనల్ వ్యాధులు మొదలుకొని క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల వరకు ముందుగా గుర్తించి రోగుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు ఆరోగ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలంలోని ముప్పవరం ఆరోగ్య ఉప కేంద్రం ఆ దిశగా పనిచేస్తుందని సిబ్బంది తెలిపారు. బుధవారం ఆ ఉప కేంద్రాన్ని 'ప్రజాశక్తి' సందర్శించింది. సిబ్బంది 'ప్రజాశక్తి'తో తాము అందిస్తున్న వైద్యసేవలు వివరించారు. ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో జాగర్లమూడి వారిపాలెం ఉంది. ఇక్కడ ఎంపీహెచ్ఎఫ్‌గా వి రామాంజమ్మ, ఎంఎల్‌హెచ్‌పిగా సుస్మిత, ఆశాకార్యకర్తలు కె గాంధీ, సిహెచ్ ఏసుమ్మ, జి వెంకాయమ్మ, కె తేజశ్రీ పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ సిబ్బంది ఎన్‌సిడిసిడి సర్వే చేస్తున్నామని చెప్పారు. ముప్పవరంలో 3,284 మంది జనాభా ఉండగా అందులో 1,673 మంది వ్యక్తులను వివిధ వ్యాధుల రోగులుగా గుర్తించి వారిలో 503 మందిని వివిధ రకాల వ్యాధులు ఉన్నవారిగా తీర్చినట్లు చెప్పారు. వారిలో ప్రస్తుతం బిపి 90 మందికి, షుగర్ 196 మందికి, నోటి క్యాన్సర్ ఏడుగురికి, బ్రెస్ట్ క్యాన్సర్ ఒకరికి, గర్భాశయ క్యాన్సర్ ఒకరికి, సిఓపిడి ఆరుగురికి, ఎన్ఎఫ్ఎల్‌డి 1367 మందికి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామే కాకుండా, వీరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నట్లు చెప్పారు. ముప్పవరం సబ్ సెంటర్ పరిధిలోని ముప్పవరం, జాగర్లమూడి వారిపాలెం గ్రామాల్లో ఐదేళ్లలోపు పిల్లలు 311 మంది, గర్భిణీ స్త్రీలు 35 మంది ఉన్నారని ఎంపీహెచ్ఏఎఫ్ రామాంజమ్మ తెలిపారు. గర్భిణీ స్త్రీలను రిజిస్ట్రేషన్ చేయడం, పుట్టిన రోజులను రిజిస్ట్రేషన్ చేయడం, చిన్నపిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయటం, జ్వరాలు, కుష్టు వ్యాధి సర్వే, టార్గెట్ కపుల్స్‌ను నెల నెల పరిశీలించటం, బాలింతలను, గర్భిణీ స్త్రీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి హెచ్‌బి పరీక్షలు, సర్వేలు చేయించడం తమ విధి అని తెలిపారు. ఉప కేంద్రంలో నిరంతరం పిల్లల బరువు తూకం వేయటం, ప్రతి సోమవారం, గురువారంలలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల చేత ఐరన్ టాబ్లెట్లు మింగిస్తుంటామని తెలిపారు. ప్రతిరోజు సబ్ సెంటర్‌కు వచ్చే వారికి షుగర్, బీపీ హెచ్‌బి పరీక్షలు చేస్తామన్నారు. ముప్పవరం సబ్ సెంటర్లో ప్రతిరోజు 20 నుండి 30 వరకు ఓపి ఉంటుందని తెలిపారు.

ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులు

ప్రజాశక్తి - ఇంకొల్లు



చిన్న చిన్న పాకెట్లలో చిరుధాన్యాలు

ఇంకొల్లు, కడవకుదురు రోడ్డులో వివిధ రకాల చిరుధాన్యాలతో సహజ సిద్ధంగా పండించిన, నిల్వకు ఎలాంటి రసాయనాలు ఉపయోగించని, చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్‌తో ఆరోగ్యమంతమైన బలవర్ధకర ఆహారం తయారు చేసి విక్రయిస్తున్నారు. నాణ్యత గల తొమ్మిది రకాల చిరుధాన్యాలు రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అండ కొర్రలు, ఆరికెలు, ఊదలు, సామలు, వరిగెలు అందుబాటులో ఉంచారు. బీన్స్, సెనగలు, మినుములు, పెసలు, ఉలవలు, కందులు, పచ్చి బఠాణి ఏడు రకాల పప్పు దినుసులు, గుమ్మడి, పొద్దు తిరుగుడు, పువ్వు, పుచ్చా, మెంతు గింజలు, బియ్యం ఐదురకాల గింజలు, క్వినోవా బియం, నల్లబియ్యం, ముడి బియ్యంతోపాటు బార్లీ, మొక్కజొన్న, ఓట్స్, బాదం, జీడిపప్పు, ఎండు ఖర్జూరం, సుగంధ ఉత్పత్తులైన యాలుకలు, సొంటి అన్నీ కలిపి 27 రకాల ఉత్పత్తులు శ్రీ ఆరోగ్య ఫుడ్ ప్రొడక్ట్స్ అందుబాటులోకి తెచ్చింది. ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో 100 పట్టణాలకు స్వయంగా సరఫరా చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం టిఫన్ బదులుగా రెండు కప్పులు ఈ మల్టీ గ్రీన్ హెల్త్ మిక్స్ తోజావ చేసుకుని తాగడం ద్వారా బిపి, షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రించుకోవచ్చని ప్రొడక్ట్స్ యజమాని బెల్లం అఖిల్, చుండి సాంబశివరావు తెలిపారు.

10ఏళ్ల క్రితమే ఈ ఉత్పత్తులు తయారీ

దాదాపు పదేళ్ల క్రితం 2015లోనే ఆరోగ్య ఫుడ్ ప్రొడక్ట్స్ తయారీ ప్రారంభించినట్లు బెల్లం అఖిల్ తెలిపారు. ప్రస్తుతం ఒత్తిడి జీవనంలో మనం డబ్బు కన్నా ఆరోగ్యానికే ప్రాధాన్యత ఇచ్చుకోవాలి. ఆరోగ్య సర్వేలో వివిధ రకాల కల్తీ ఆహారాలు తినటంతో పిల్లల నుంచి యువకులు, నడి వయస్కులు, వృద్ధుల వరకు అనారోగ్యల పాలు అవుతున్నారు. వీటి అన్నిటికీ రోగ నివారణకు ప్రత్యామ్నాయంగా వైద్యులు, వైద్యం నిపుణులు, ఆయుర్వేద డాక్టర్లు సైతం పకృతి వ్యవసాయం ద్వారా పురుగు మందులు, రసాయనాలు వాడని మన పూర్వీకులు తిన్న ఆహార పదార్థాలు మళ్లీ తినటం ఒక్కటే మార్గమని చెబుతున్నారు. ఆరోగ్య ఫుడ్స్ వ్యవస్థాపకుడు అఖిల్ 10ఏళ్ల క్రితమే మానవ జీవన ఆరోగ్యం విషయంలో చిరుధాన్యాలు, ధాన్యాలు, పప్పుల ప్రాధాన్యత గుర్తించి ఆరోగ్య ఫుడ్ ప్రొడక్ట్స్ స్థాపించారు. ఎలాంటి రసాయనాలు లేకుండా పండించిన ఉత్పత్తులు నిలవ ఉండటానికి సైతం ఉపయోగించకుండా సహజ సిద్ధంగా సేకరించిన చిరుధాన్యాలు, ధాన్యాలు, డ్రైఫ్రూట్స్, యాలకులు, సొంటి వంటి సుగంధలును కలిపి 27 రకాల ఉత్పత్తులు తయారు చేస్తున్నారు.

సామాన్యులకు అందుబాటు ధరలు

పేదల నుంచి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించారు. ఉత్పత్తులన్నీ వాడుకోవటానికి ఎక్కడికైనా తీసుకెళ్లి వినియోగించుకోవటానికి అనువుగా ఉండే విధంగా కేవలం అరకేజీ ప్యాకింగ్ మాత్రమే తయారు చేస్తున్నారు. కార్పోరేట్ కంపెనీల్లో అమ్మే చిరుధాన్యాల ఉత్పత్తుల ధరలతో పోల్చుకుంటే ఇవి తక్కువని చెప్పారు. మల్టీ గ్రీన్ హెల్త్ మిక్స్ అనే ప్రోడక్ట్ అరకేజీ రూ.150 ఎమ్మార్పీ నిర్ణయించారు. రిటైల్ అమ్మకం దుకాణాలకు వారికి లాభం ఉండే విధంగా సరఫరా చేస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 100 పట్టణాల్లో ఈ ఉత్పత్తులు స్వయంగా వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నారు.

బిపి, షుగర్, కొలెస్ట్రాల్ నివారణ

పిల్లల నుంచి వృద్ధుల వరకు మధుమేహం, బిపి, కొలెస్ట్రాల్ తోపాటు ఇతర ఆరోగ్య సమస్యలు తినే ఆహారం ద్వారా ఎక్కువ అవుతున్నాయి. మల్టీ గ్రీన్ హెల్త్ మిక్స్ టిఫన్‌కు బదులు రెండు కప్పులు జావాలా కాచుకొని ఉదయాన్నే తాగడం ఆరోగ్యమని తెలిపారు. వీటిని వాడితే బిపి, షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో మెరుగైన ఫలితం ఉంటుందని తెలిపారు. జింక్ ఫుడ్స్, కల్తీ ఆహారం తినే బదులు నేరుగా ఈ జావా తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. గ్యాస్ ట్రబుల్, అల్సర్ వంటి వ్యాధులు నియంత్రించవచ్చని తెలిపారు. చట్ట పరంగానే అన్ని అర్హతలతో ఈ ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

యువతకు ఉపాధి

చదువుకున్న అఖిల్ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా చిరుధాన్యాల ఉత్పత్తులతో ఆరోగ్య ఫుడ్ ప్రొడక్ట్స్ స్థాపించి స్వయంగా తన నిరుద్యోగ సమస్య తీర్చుకోవటమే కాకుండా 15 మంది వరకు ఉపాధి కల్పిస్తున్నారు. ఈ ఉత్పత్తులు తయారు చేయటం నుంచి అమ్మటం వరకు వీరు సహాయపడుతూ ఆర్థికంగా వారి జీవన ఉపాధి పొందుతు ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తున్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ 4వ లైనులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సభ నిర్వహించారు. సభాకు అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు అధ్యక్షత వ్యవహించారు. నిమ్మరాజు నాగేశ్వరరావు అతిధులను ఆహ్వానించగా వారణాసి రఘురామశర్మ సమన్వయం చేశారు. అసోసియేట్ జిల్లా ప్రెసిడెంట్ టి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఎస్‌టిఒ షేక్ అబ్దుల్ ఖాధర్, విశ్రాంత హెచ్‌ఎంలు కె దేవసహాయం, కె ఝాన్సి పాల్గొన్నారు.




స్కాన్ సెంటర్లను పరిశీలిస్తున్న విజయమ్మ

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

స్కాన్ సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలకు తప్పవని వైద్యాధికారి విజయమ్మ అన్నారు. పట్టణంలోని ప్రేమ హార్ట్, చీరాల స్కాన్ సెంటర్, రాజ్యలక్ష్మి స్కాన్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రేమ హార్ట్ సెంటర్ నిర్వహణపైన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కాన్ సెంటర్ యాజమాన్యాలు తప్పనిసరిగా పిసిపిఎన్డిటి నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, డిప్యూటీ డెమో బి మరియమ్మ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సీనా నాయక్

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి -బల్లికురవ

మండలంలోని ముక్తేశ్వరంకు చెందిన పాలపర్తి రమాదేవి ఇటీవల మృతి చెందింది. ఆమె నామినీ ఉయ్యాల భూలక్ష్మికి ఎపిజిబి చీఫ్ మేనేజర్ కె సీనా నాయక్ రూ.2 లక్షల విలువైన చెక్కును బుధవారం అందజేశారు. మృతురాలికి స్వయాన కూతురైన భూలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీమా పథకాల్లో చేరి లబ్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ కుమారి జి బిందు మాధవి, క్షేత్రీయ అధికారి సాయి రాఘవేంద్ర పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను పదవి నుండి తప్పించండి

ప్రజాశక్తి - పర్చూరు

ఎపి డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజును తన పదవి నుండి తక్షణం తప్పించాలని ఎయిమ్ అధ్యక్షులు కూరాకుల ఇస్సాకు బాబు డిమాండ్ చేశారు. స్థానికంగా ఇస్సాకుబాబు మాట్లాడుతూ బ్యాంకులకు రుణాలు ఎగవేసినట్లు రఘురామకృష్ణం రాజుపై ఉన్న ఆర్థిక నేరాల కేసును సిబిఐ సజావుగా విచారించాలంటే ఆయను వెంటనే డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని అన్నారు. గతంలో సీనియర్ ఐపిఎస్ అధికారి పీవి సునీల్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలు సిట్ సజావుగా విచారణ జరిపేందుకు సునీల్ కుమార్‌ను ప్రభుత్వం తాత్కాలికంగా సస్పెండ్ చేసిన విషయాన్ని అయన గుర్తు చేశారు. రఘురామకృష్ణం రాజు కేసుపై ఉన్న స్టే సుప్రీం కోర్టు ఎత్తివేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు పులిపాటి అరుణ్, అడే రాఘువ, తెలగతోటి భరత్, అడే దయాసాగర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వివిధ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 18న గురువారం సాయంత్రం 4.30 గంటల నుంచి ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి.వీరాంజనేయులు బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులపై ప్రభుత్వాలు, అధికారుల వేధింపులు కొనసాగించడం తగదన్నారు. సీనియర్ టీచర్లకు, ముఖ్యంగా 2010కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ అర్హత విధించడం అన్యాయమని పేర్కొన్నారు. దీనిపై విద్యా హక్కు చట్టాన్ని సవరించి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సి 100 డేస్ ప్రోగ్రాం పేరుతో విద్యార్థులపై మానసిక, శారీరక ఒత్తిడి పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారాలు, సెలవు దినాల్లో కూడా క్లాసులు నిర్వహించే ప్రక్రియ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రోగ్రాంలో విద్యార్థులకు స్వేచ్ఛగా, అవసరమైన అంశాలు నేర్పే అవకాశం కల్పించాలని కోరారు. సింగిల్ టీచర్ల సెలవుల విషయంలో ఓహెచ్‌ల వినియోగంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని, గురుకుల సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయులపట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్న ఆ శాఖ అధికారులు వ్యవహారశైలిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో ఎంఈఓలు ఉపాధ్యాయుల పట్ల, ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న తీరును సరిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలో ఇదే చివరి పోరాట కార్యక్రమమని, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి మహిళా కార్యకర్తలు, నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గాంధీ పేరును తీసేస్తే ఉద్యమిస్తాం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా



నిరసన చేపట్టిన కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీని రద్దు చేస్తే ఊరుకోమని, గాంధీ పేరును తీసివేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హెచ్చరించారు. ఉపాధి హామీలో మహాత్మా గాంధీ పేరున తీసివేసే ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ ఒంగోలు ట్రంక్ రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పేద ప్రజలకు కష్టకాలంలో అండగా ఉండేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీని 2005 లో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీల ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రూ.140 కోట్ల మంది భారతీయులకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 70 శాతం పైగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించిన గొప్ప పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ అని తెలిపారు. ఆ పథకానికి గాంధీ పేరు లేకుండా చేసేందుకు బిజెపి పార్లమెంట్లో ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త బిఆర్ గౌస్, దర్శి సమన్వయకర్త కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు కృష్ణారెడ్డి, కొండేపి సమన్వయకర్త శ్రీపతి సతీష్, ఎస్సి చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్‌వర్మ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ వలీ పాల్గొన్నారు.

'సాయిరాం'లో బాలురకు ప్రత్యేక క్యాంపస్

- చైర్మన్ డాక్టర్ అంజయ్య వెల్లడి
- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ అంజయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శ్రీ సాయిరాం జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలురకు ప్రత్యేక క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ కరి అంజయ్య తెలిపారు. శ్రీ సాయిరాం జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సభా కార్యక్రమానికి సెక్రటరీ, కరస్పాండెంట్ కొప్పర్తి మోహన్ రావు అధ్యక్షత వహించారు. చైర్మన్ డాక్టర్ కరి అంజయ్య విద్యార్థులకు కళాశాల లక్ష్యాలను ఆశయాలను వివరించారు. బాలురకు కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రత్యేక క్యాంపస్ ను ప్రారంభిస్తున్నామ తెలిపారు. ముఖ్య అతిథులుగా పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కరి క్రిష్ణచైతన్య, కళాశాల ప్రిన్సిపల్ రాఘవ, యు.టి.ఎఫ్ నాయకులు డి.వీరాంజనేయులు, పోతులూరయ్య, రవి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క తి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్యరూపకం

19న కనిగిరిలో కార్మిక, కర్షక సదస్సు

ప్రజాశక్తి-కనిగిరి

సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 19న సాయంత్రం 4.30కు కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో కార్మిక, కర్షక సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. లేబర్ కోడ్ అమలు రద్దు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని కోరుతూ ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మిక, కర్షకులు ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గోడౌన్‌లలో మౌలిక వసతులు కల్పించాలి..

ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని గోడౌన్‌లలో మౌలిక వసతులు కల్పించాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు సూచించారు.బాపట్ల జిల్లా కేంద్రంలోని పొగాకు గోడౌన్‌ను ఆయన మార్క్‌ఫెడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బాపట్ల శీలంవారిపాలెంలో ఉన్న మార్క్‌ఫెడ్ జిల్లా కార్యాలయాన్ని సందర్శించి సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా మేనేజర్ కరుణ శ్రీ,ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమ, దయ గుణాల ప్రతిరూపమే 'ఏసుక్రీస్తు'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రేమ, దయ, క్షమ గుణాల ప్రతిరూపమే ఏసుక్రీస్తు అని డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ క్రిస్మస్ కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, జిల్లా సమాచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు వెంకట్రమణ, అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి యాప్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లావ్యాప్తంగా శక్తి బందాలు బుధవారం జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శక్తి బందాల సభ్యులు విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం మరియు దాని ఉపయోగాలు, పోక్సో చట్టాల ప్రాముఖ్యత, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, శక్తి బందాల సిబ్బంది పాల్గొన్నారు.

ట్రంకురోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



విస్తరణ పనులు ప్రారంభించిన అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సుదీర్ఘకాలంగా చర్చనీయాంశంగా వున్న ఒంగోలు ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. భవన/షాపు యాజమానుల అభ్యర్థన మేరకు ప్రతిపాదిత మాస్టరు ప్లాను రోడ్డును కౌన్సిల్ తీర్మానం మేరకు 80 అడుగులకు గానూ రహదారి అభివద్ధి ప్రణాళిక (రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్)ను ఆమోదించి విస్తరణ చేయుటకు నిర్ణయించబడింది. ఈ నేపథ్యంలో మార్కింగ్ చేసే పనిని బుధవారం నాడు ప్రారంభించారు. తదుపరి సదరు 100 అడుగుల రోడ్డునకు అనగా చర్చి సెంటర్ నుండి ఓల్డ్ మార్కెట్ వరకు ఇరు వైపులా గల ప్రభావిత భవనాలను మరలా సర్వే చేసి 80 అడుగులకు గాను మార్కింగ్ మరియు ప్రభావిత సర్వే స్కెచ్ లను తయారు చేసి, నష్ట పరిహారమును అంచనా వేయుట కొరకు సంబంధిత అధికారులకు పంపడం కోసం ట్రంకు రోడ్డు నందు చర్చి సెంటరు నుండి ఓల్డ్ మార్కెట్ రోడ్డు వరకు నష్ట పరిహారమును అంచనా వేయు నిమిత్తం, సెంటర్ లైను నుండి ఇరువైపులా 40 అడుగులకు (మొత్తం 80 అడుగులకు) సర్వే చేసి మార్కింగ్ ఇచ్చేందుకు గాను భవన/ షాపు యజమానులు ఒంగోలు నగర పాలక సంస్థ వారికి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు కోరారు.

క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతా..

- ఒంగోలు మినీ స్టేడియాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా..
- శాప్ చైర్మన్ రవినాయుడు వెల్లడి



మాట్లాడుతున్న శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ ఏ.రవినాయుడు తెలిపారు. ఏపి క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఒంగోలు డాక్టర్ పి.ఆనంద్ మినీ స్టేడియంను బుధవారం ఆయన సందర్శించారు. మినీ స్టేడియం మొత్తం కలియ తిరిగారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మినీ స్టేడియాన్ని పూర్తిస్థాయిలో అభివ ద్ధి చేస్తామని ఆయన తెలిపారు. 2.37 కోట్లతో అభివద్ధి చేసేందుకు పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు సిఫార్సులు మేరకు బాస్కెట్ బాల్ కోర్ట్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్- 1 వద్ద బ్యాడ్మింటన్ కోర్ట్, ఒంగోలు డి ఆర్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో ఫుట్ బాల్ కోర్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. మినీ స్టేడియంలో వాకర్స్ కోసం 200 మీటర్ల ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో శాప్ డైరెక్టర్ సంతోష్ జిల్లా క్రీడాభివ ద్ధి అధికారి జి రాజరాజేశ్వరి ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుర్ర భాస్కరరావు పాల్గొన్నారు.

పెన్షన్ వ్యవస్థపై

ప్రభుత్వాల విధానాలు ఆందోళనకరం

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం



మాట్లాడుతున్న డాక్టర్ కంచర్ల సుబ్బారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ వ్యవస్థపై విధిస్తున్న వివిధ సంస్కరణలు పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచర్ల సుబ్బారావు అన్నారు. బుధవారం ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం పున్నయ్య భవన్‌లో ఘనంగా జరిగింది. సంఘ జిల్లా నాయకులు అంకిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల సుబ్బారావు మాట్లాడారు. పెన్షన్ సౌకర్యం అమలుకు సంబంధించిన చారిత్రక నేపథ్యాన్ని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా పెన్షనర్ల పితామహుడిగా గుర్తింపు పొందిన డి.ఎస్. నకిరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కె. రామ్మోహన్‌రావు, ఎం.వి. శేషయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

జడ్పీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జడ్పీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కేక్‌ను కోసి.. అందరికీ పంచారు ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శరత్‌బాబు, ఆర్‌సి హెచ్.కృష్ణారెడ్డి, జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.